**పూర్తి పేరు:**

ఇనపకుతికి వేంకట నాగ సత్యనారాయణ రాజు

**జన్మస్థలం:**

చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా

**చదువు:**

B.Com., MA (IR&PM)

**అభిరుచులు:**

సనాతన ధర్మం, కవితలు, వ్యాసాలు.



**పరిచయం:** మానవ వనరుల అభివృద్ధి అధికారి గా ఓ 20+ సం.ల అనుభవం నాలో ఉన్న కవిని తరచుగా తట్టి లేపుతుంది. మానవ సంబంధాలు సరిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అనే విషయం అంచెలంచెలుగా అవగతమైనది. శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి మూలాన రామ రసాస్వాదన, భాగవత మహిమ, సనాతన ధర్మం పట్ల ఒక అవగాహన కలిగాయి. ఈ అవగాహన నా వృత్తిలో ఇంకా మెలకువలు నేర్చుకొనే అవకాశాన్ని ఇచ్చింది. ఆధ్యాత్మికత నాలాంటి సగటు జీవికి ఎంత అవసరమో గత 5 సం.లు గా బాగా అవగతమైనది.

జీవన పరమార్ధం తెలుసుకోలేని జీవులు బ్రతికి లేక చచ్చి ప్రయొజనం లేదు ఈ జగత్తులో. ఎందరివో వృధా జీవన సరళిలు నాకు సరైన పాఠాలు చెప్పాయి. ఆ పాఠాల లోంచి ఈశ్వరానుగ్రహంగా వచ్చేవే ఈ నా కవితలూ, వ్యాసాలూ, అభిప్రాయాలు

**ఆవకాయ సంపాదకులు**

*మానవ వనరుల అభివృద్ధి అధికారి గా ఓ 20+ సం.ల అనుభవం నాలో ఉన్న కవిని తరచుగా తట్టి లేపుతుంది. మానవ సంబంధాలు సరిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అనే విషయం అంచెలంచెలుగా అవగతమైనది.* అని తమ గురించి పరిచయం చేసుకునే శ్రీరాజు గారు పేరుపొందిన ఒక ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలో General Manager - Organization Change Initiative గా గురుతరమైన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మానవ వనరుల అభివృద్ధి అధికారిగా శ్రీరాజుగారు మానవ సంబంధాలనే తమ రచనలకు పునాదిగా చేసుకోవడం ఆశ్చర్యకరమేమీ కాదు. అందువల్లనే ఈరోజు ఆవకాయ.కామ్ వారిని మానవసంబంధాలు□సాహిత్యం అన్న విషయంపై నాలుగు మాటలు చర్చించడానికి కోరుకొంది. దానికి ఒప్పుకున్న రాజుగారికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఈ ముఖాముఖిని ప్రారంభిస్తున్నాం.

నమస్కారం రాజు గారు.

**రాజు గారు**

Thanks Raghu garu for the intro.

**ఆవకాయ సంపాదకులు**

ప్రశ్న 1: Maslow's Hierarchy of Needs క్రియేటివిటీని అత్యున్నత స్థానంలో నిలిపింది. ఒక మానవ వనరుల అభివృద్ధి నిపుణిడిగా, సాహిత్యాభిమానిగా మీరు ఈ సిద్ధాంతాన్ని మా పాఠకుల కోసం కొద్దిగా వివరించండి!.

**రాజు గారు**

మాస్లోవ్ సిద్ధాంతం నిజాయితీ, నైతికత, రాగద్వేషాలకతీతమైన నిష్పక్షపాతం మొదలైన వాటిల్ని జీవితంలో ముఖ్యమైన అంశాలుగా పేర్కొంటుంది. కానీ మనం చూస్తుంటాం...మన చుట్టూ వున్నవాళ్ళలో చాలామంది భౌతికమైన అవసరాల కోసమే జీవిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు చెప్పాలంటే చాలమందికి జుట్టుకు రంగేసుకుంటారు. ఎందుకు? అంటే యవ్వనాన్ని బంధించి పెట్టుకోవడానికి! కానీ అది భౌతికంగా సాధ్యమా? వాళ్ళెందుకు హుందాగా వయోజనులు కాలేరు?

శిశిరంలో చెట్లు ఆకుల్ని రాలుస్తాయి. ఆ ఆకులు ఆకుపచ్చనుండి పసుపుకు తిరిగి రాలిపోతాయి. ఈ దృశ్యాల్ని మనం ఆస్వాదిస్తాం. మన జుట్టు నలుపు నుండి తెలుపుకు తిరగడాన్ని కూడా అలా ఎందుకు ఆస్వాదించలేరు!

సరైన జీవన విధానమే ప్రతి మనిషిని మాస్లోవ్ పిరమిడ్ లోని అత్యున్నత స్థానమైన "సెల్ఫ్ ఆక్చ్యువలైజేషన్" కు తీసుకువెళుతుంది.

అలానే సాహిత్యం కూడా మనిషి యొక్క అత్యున్నత విలువల్ని ప్రతిఫలించాలి. ఆ విలువలు సరైన జీవితం నుండే సాధ్యం. ఆ విలువలే మనలోని భావనాత్మక పరంపరను సరైన మార్గంలో నడిపిస్తాయి. ఆవిధంగా మాస్లోవ్ సిద్ధాంతం మన దైనందిన జీవితాలకు + సాహిత్యానికి అన్వయించుకోవచ్చు.

**ఆవకాయ సంపాదకులు**

ప్రశ్న 2: బావుంది రాజుగారు. రెండవ ప్రశ్న.

మనిషిలోని స్థాయీ భావలైన సంతోషం, దు:ఖం, కోపం, శాంతం మొదలైనవి మనిషిలోని కళాత్మకతను ఏవిధంగా ప్రభావితం చేస్తాయి?

**రాజు గారు**

ఇదే ప్రశ్నను హార్వర్డ్ యూనివర్సిటీలోని కొద్దిమంది మేధావులకు వచ్చింది. దీనిపై వాళ్ళు విస్తృతమైన పరిశోధననే చేసారు. అదికూడా ఇటీవలే అంటే 2008లో చేసారు. ఇదో యాదృచ్ఛికమైన విషయం. ఎందుకంటే నేను ఇటీవలే ఆ పరిశోధనను చదివాను. ఇప్పుడు మీరు అదేరకమైన ప్రశ్న వేసారు.

హార్వర్డ్ యూనివర్సిటీ పరిశోధన ప్రకారం భౌతిక, సామాజిక అంశాలే మనిషిలోని కళాత్మకతను ప్రభావితం చేస్తుంది. వాళ్ళు మూడు రకాలైన మనుష్యుల్ని అధ్యయనం చేసారు. మొదటి గుంపు జైల్లో శిక్షలనుభవిస్తున్నవారు. రెండవ గుంపు సమాజంలో పేరు ప్రఖ్యాతలను పొందిన వారు. మూడో గుంపు సమాజంలో నిర్లక్ష్యానికి గురైనవారు. (socially rejected, socially approved and neutral to the society.)

వీళ్ళ ముగ్గురునీ కొన్ని కళల్ని ప్రదర్శించమని యూనివర్సిటీవారు అడిగినపుడు మూడవ గుంపైన సమాజ బహిష్కృతులే అద్భుతంగా ప్రదర్శించారు. మన తెలుగు సాహిత్యంలో చూస్తే శ్రీశ్రీగారి మహా ప్రస్థానం ఇలాంటి అద్భుతమైన భావజాలాన్ని శక్తివంతమైన శబ్ద మాధ్యమం ద్వారా సమాజంలోకి ప్రాకింది. గమనించి చూస్తే మహాప్రస్థానంలో సమాజం పట్ల శ్రీశ్రీకి వున్న తిరస్కారం చాలా బలంగా కనబడుతుంది. అతని కడుపు మంట అతనిచే అలాంటి గొప్ప కవిత్వాని వ్రాయించింది. కానీ ఖడ్గసృష్టికి వచ్చేసరికి కడుపుమండిన శ్రీశ్రీ కాస్త కడుపు నిండినవాడవ్వడంతో ఖడ్గసృష్టిలో మహాప్రస్థానమంత పదును కనబడదు.

అలానే పోతన భాగవతాన్ని తీసుకోండి. పోతనలోని భక్తి, భగవంతుని పట్ల తాదాత్మ్యం ప్రతి అక్షరంలోనూ కనబడుతుంది. ఆయన తన వ్యక్తిగత అస్తిత్వాన్ని పోగొట్టుకొని భాగవతాన్ని వ్రాసాడనిపిస్తుంది. అందుకే అది అమోఘమైన రచనగా ఇప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయింది.

శ్రీనాథ మహాకవి కాశీఖండంలో "పెద్దనిద్రకు మాగన్ను పట్టువేళ" అని కాశీలోని మరణాల్ని వర్ణిస్తాడు. మహారసికుడైన శ్రీనాథుడు గొప్ప వేదాంత భావాన్ని పలికించడం కూడా మరో ఉదాహరణ. ఇలాంటి భావనాత్మక ప్రదర్శనల ద్వారా ఆయా కవుల్లో జరిగిన అంతర్మధనాన్ని, పరివర్తనలని మనం ప్రత్యక్షంగా చూడవచ్చు.

ఏసి గదుల్లో కూర్చిని సాహిత్యాన్ని సృష్టించేవారిలో వాళ్ళ సుఖమయ జీవితం యొక్క పార్శ్వం వద్దన్నా కనబడుతుంది.

కాబట్టి మనిషి యొక్క భౌతిక, సమాజికాంశాలే మనిషి భావాల్ని నిర్దేశిస్తాయి. ఆ భావాలే తదనుగుణంగా సాహిత్యం సృష్టించబడతాయి.

Here is the brief about the Harvard study:

The Harvard study Conducted by Modupe Akinola and Wendy Berry Mendes (Personality and Social Psychology Bulletin, December 1, 2008) examined a range of subjects including a group shown to have a vulnerability to depression (determined by participants' baseline levels of an adrenal steroid, which has been previously linked to depression) and subjected them to various social situations. Participants were asked to create works of art after experiencing social rejection, social approval or a neutral situation. When professional artists evaluated these works of art the group who experienced rejection prior to the creation of the artwork was consistently ranked higher than the other two groups. Strengthening these results is the fact that the group that was judged to have a vulnerability to depression was ranked the highest. According to the researchers "These data provide evidence of possible biological and social pathways to artistic creativity."

**ఆవకాయ సంపాదకులు**

మంచి విశ్లేషణ ఇచ్చారు రాజుగారు. చివరి ప్రశ్న.

Are intelligence & creativity synonymous? Please elaborate.

**రాజు గారు**

మేధోశక్తి, కళాత్మకత రెండూ వేరువేరు శక్తులు. కానీ ఒకదాని నుంచి మరొకటి ప్రభావితమౌతూ వుంటాయి.

మేధోశక్తి మూలతహా విశ్లేషణాత్మకమైన శక్తి. సాధారణ ఉదాహరణలివ్వాలంటే problem solving ability (like mathematical problems or puzzles etc.). కానీ ఈ విశ్లేషణా సామర్థ్యం క్రియెటివిటీ కాలేదు. ఈ శక్తి సాధారణంగా తర్కబద్ధమైంది. అప్పటిదాకా సంపాదించిన జ్ఞానంతో ఈ శక్తి బలవత్తరమౌతుంది. ఇది బహిర్ముఖమైన శక్తి.

క్రియేటివిటీ అన్నది ఒక అంతర్ముఖత్వంలాంటిది. మామూలు దృక్కోణంతో కాకుండా విభిన్నంగా చూడడమన్నది కళాత్మకత. ప్రతి మనిషి మేధోపరమైన ప్రతిస్పందనల్ని ఎల్లప్పుడూ చూపించవచ్చు కానీ కళాత్మకమైన ప్రతిస్పందన అన్నది కొద్దిమందిలో మాత్రమే కనబడుతుంది. అది కూడా ఎల్లప్పుడూ కాదు. అప్పుడప్పుడు మాత్రమే.

**సాయికిరణ్ కుమార్ కొండముది**

“కాబట్టి మనిషి యొక్క భౌతిక, సమాజికాంశాలే మనిషి భావాల్ని నిర్దేశిస్తాయి. ఆ భావాలే తదనుగుణంగా సాహిత్యం సృష్టించబడతాయి” అన్నారు మీరు.

మేధోశక్తి, కళాత్మకత రెండు వేరు వేరు శక్తులన్నారు కదా. ఇకపైగా, కళాత్మకత అంతర్ముఖత్వంలాంటిదని కూడా అన్నారు.

మరి, భౌతిక సామాజికాంశాలే మనిషి భావాల్ని నిర్దేశిస్తాయంటున్నప్పుడు, ఒక కవికి, ఒక జర్నలిస్టుకు ఎలాంటి తేడా ఉంటుంది? ఉంటే ఎందుకు ఉంటుంది అన్న కోణంలో మరి కొద్దిగా వివరించగలరు.

**రాజు గారు**

సాయి కిరణ్ గారు, మీ ప్రశ్న లోనే సమాధానంకూడా ఉంది.

ఒక నార్ల వారు, ఒక ABK ప్రసాదు గారు దీనికి ఉదాహరణలు. మహాకవి శ్రీశ్రీ కూడా చక్కటి ఉదాహరణే. మేధోశక్తి సృజనాత్మకత body and soul లాంటివి. ఒక కవి జర్నలిస్టు ఐతే పర్యవసానం సృజనతో కూడిన వార్త అంటె వార్తా విశ్లేషణ తో పాటూ ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నమూ జరుగుతుంది. Thanks.

*5 ఏప్రిల్, 2010 న ఆవకాయ ఆన్ లైనులో జరిగిన ఇంటర్వ్యూ ఇది.*